Reg. No. 757

అభినవసరస్వతి

[మాసపత్రిక]

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.
గుంటూరు.

సంపుటము 34 { 1942 సం॥ మే నెల 15వ తేది } సంచిక 2

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	10 0 0	చందాదారులకు	రు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

రాజపోషకులు.

శ్రీమతి, రాణి ఆదిలక్ష్మిదేవమ్మ బహదరుగారు,
గద్వాలసంస్థానము.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు, అభినవోద్దండ విద్యాశంకరభారతీ స్వాములవారు, పుష్పగిరి

౨ తంగెడ నరసింహారావుగారు, కరణము, మోర్జంపాడు.

3 ఆర్. రామారెడ్డిగారు, దైవముదిన్నె.

౪ రాజా సురభి వెంకటరత్నాంబ బహదరుగారు, రాణి, ఆఫ్ జటప్రోలు, కొల్లాపురము.

౫ శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి.

౬ రాజా రఘునందనసింగుగారు, నెల్లుట్ల.

౭ శ్రీశ్రీ జగద్గురు సచ్చిదానందాభినవశంకర భారతీస్వాములవారు, హంపి.

పోషకులు.

౧ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు.

౨ రాజా కందుకూరు బాలసూర్యప్రసాదరావు బహద్దరు జమీందారుగారు - దేవిడి

3 కొండ్రి వెంకటకృష్ణారెడ్డి దేశముఖుగారు, బసవాపురము.

౪ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురము.

౫ చావలి నరసింహావధానులుగారు, బట్టలమిల్లు మేనేజరు, సికింద్రాబాదు.

౬ రామచంద్రారెడ్డి దేశముఖుగారు, ఇనుమూరు.

౭ వైద్యరాజ దంటు సుబ్బావధానిగారు, శ్రీతిరుమల శ్రీనివాస త్రిలింగమహావిద్యాపీఠము - బెజవాడ.

అభినవసరస్వతి

సంపుటము 3౪ | చిత్రభాను సం॥ వైశాఖమాసము 1942 మే 15 తేది | సంచిక ౨

శ్రీశ్రీ జగద్గురు విరూపాక్షపీఠ విశేషములు

ఈపీఠము శంకరగురుపరంపరాగతమనియు శ్రీ విద్యారణ్యులచే శృంగేరినుండి మఱియొకశాఖగాఁ గీసి హంపి దానికి మూలస్థానముగాఁ జేయుటచే నచటి ముఖ్యదేవుఁడగు విరూపాక్షేశ్వరు పేరఁ బ్రసిద్ధమైనదనియు సంప్రదాయవిదు లందఱికి జ్ఞాతమైన విషయమే. ఆవిరూపాక్షేశ్వరునకు విద్యారణ్యులు వేయి లక్షలు వెచ్చించి వేశ్మము విరచించిరి. చేతిమీఁదుగానే శిల్పము కొంత చేసిరి. ఆయన రాతిపైఁ జేసిన శిల్ప మిప్పటివారు కాగితముపైనఁగూడఁ జేయలేరని జనులు చెప్పికొందురు. ఆవిరూపాక్షేశ్వరునకగ్రహారముకూడ సమర్పించిరి. ఏటేట నెంతయు నుత్సవములు జరుగును చైత్రశుద్ధపూర్ణిమకు రథోత్సవము మున్నగునవి రమణీయముగా జరుగును. అందు ధర్మకర్తృత్వము విరూపాక్షపీఠాధీశ్వరులది. చైత్రోత్సవములు పీఠాధిపతు లటనుండి సేతజుచుగా జరిగించుచుందురు. ప్రకృతపీఠాధిపతుల గురువులగు శ్రీ విద్యారణ్యభారతీస్వాములవారు బాల్యమం దచ్చటఁ గొంతకాల ముండి యుత్సవాదులు జరిపించుచు వచ్చినను విస్తృతములగు విదేశములు సంచరించుటలో నవకాశము లేక చాలకాల మటు పోక ప్రతినిధుల వలననే పనులు నెఱవేర్పించుచు వచ్చిరి. 18 సం॥లనాఁడు స్వాగ్రహారమగు సదాశివునిపేటకు సమీపస్థమగు వెనికేపల్లిలో వీరు విదేహకైవల్యము నొందుటచేఁ దదాది తత్పీఠమునకు శ్రీ సచ్చిదానందాభినవశంకరభారతీస్వాములవారు సర్వాధికారులై సంచరించుచున్నారు. విరూపాక్షమునకు విదూరస్థమగు వెనికేపల్లిలోఁ బీఠమెక్కినను బిల్లహారైనను నాత్మీయపీఠమూలస్థానము నన్వేషించుకొనుచు నాఁడేండ్లకే యచటి కరిగిరి. హంపీవిరూపాక్షక్షేత్రకార్యభార మఖిలము నొదల వేసికొని యా ప్రాంతమందే యాఱేండ్లుండిరి. మరల నైదాఱేండ్లేమి చేసిరో యేమో దేశసంచారము నిజామురాష్ట్ర నిజాంబాదు, ఆదులాబాదు నందేడుమండలములమధ్య సంచరించుచు నంతదూరమునుండి యొకామొకి యీ సం॥ విరూపాక్షేశ్వరు నుత్సవములకు హంపి కరిగిరి. ఉత్సవములు జరిపించి శంకరజయంతికూడ నక్కడనే సాగించి శ్లాఘ్యమానులై యున్నవారు. బహుశః, ఈ సం॥ చాతుర్మాస్యదేవీనవరాత్రోత్సవాదులుగూడ [illegible] నిజపీఠస్థానాభిమాన మన నిట్లుండవలదా?

మూఢవిశ్వాసములు

(బొమ్మకంటి కృష్ణమూర్తిగారు)

... మూఢాచారవిషవల్లీబీజముల నేమహానీయులు నాటిరో కాని యవి ... మొలచి ... పట్టణ గ్రామ మాకందభూరుహముల నల్లిబిల్లిగా నల్లుకొని ... జరజర(బ్రాకుచు నట్టిట్టనరాని యిడుముల గుడుప సిద్ధముగా నున్నవి దాని ... తెగవేయుట కేమహాత్ముడును ... జనియించి పోవుట లేదేమియో. కటకటా! విద్యావిహీనులును కరుణా విహీనులును ... దీనికి దాసులవుచున్నారు... ఈనాటి దేశమున నున్నవారు, ఆ నోరులేనివారే కాని యున్నతాధికారులు మెజస్ట్రేటధికారము గల్గి దేశమును... కత్తిచేతనే పాలించుచున్నవి. కత్తులతో నమ్మవారికిని నానావిధ సాన్నిధ్యమున(బలిచేయు కష్టింభిడులకును నున్న పలుకుబడి గొప్పయధికారులకుగూడ లేకుంట స్పష్టము. పూర్వము కలరా మొదలగు గొప్పవ్యాధులను మారిదేవి నివారణకై యుత్సవము సలుపుచుండెడివారు. ఇప్పుడన్నను సూక్ష్మకాలములో నెన్నియో విధముల నమ్మవారికి దండములు పెట్టుటయును మొక్కుబడులు సమర్పించుటయును మొదలుపెట్టుచున్నారు. ఆ యమ్మవారి పేరుచెప్పి కలరా మొదలగు వ్యాధులుండెడి దినములలో వేలకొలది నోరులేని జీవులను నిర్దయ హృదయముతో ఖండించి పాతకము కూడగట్టుకొనుచున్నారు. పాతకము చలిమిడి పానకములు మొదలగు నైవేద్యములతో సరిపోవుటయు లేదట. పెద్దపెద్ద దేవతలు బల్లెములు కత్తులు చేతబూని రక్తము గ్రోలుచున్నట్లు ఘోరముగ వర్ణించి క్షుద్రదేవతలకు బలి భోజ్యములగు నాహార్యవస్తువుల నర్పించుచున్నారు. కోళ్ళు గొర్రెలు మేకలు మొదలగు జీవులతో సంతృప్తి నొందక పెద్దపెద్ద దున్నపోతులనుగూడ బలియిచ్చుచున్నారు. చిన్నజీవులు లెక్కకు వేలకొలది యమపురికేగును గాని ... పెద్దజీవులు కాక 10, 12 వేలకుల సంఖ్యను మించుట తలపోయుటకు. అనుదినము నీఘోరకృత్యములు జూచువారి మానసము కెట్టి వ్యథ కలుగునో వర్ణింప నలవిగాదు. ఇది యన్యాయమని యాదరించి చెప్పువారుండరు ... కిరాతకృత్యమని ఘోషించువారు లేరు. కాని సమయము వచ్చినపుడు పెద్ద పెద్దలే ముందంజవైచి యీదురాచారమున కెక్కువ ప్రోత్సాహమిచ్చి ... మొక్కుబడులను పేరుచెప్పి పెద్దజీవులను దెప్పించి వధింపించుచుందురు.

నిశ్చయముగా యమధర్మరాజు యమలోకమున నున్నచో నిట్టిపురుషుల కెట్టిశిక్ష విధించునో దురూహ్యము. పాప పుణ్యములు జ్ఞానపూర్వకముగ నొనర్చిన సంకల్పమునకు లోనగునని యిట్టి కిరాతకృత్యములవలన... పాపము నార్జించుచున్నారు. ఓ గతానుగతికాంధులారా! ఎంత కాల మిట్లు జీవహింసం జేసి... పాపము మూటగట్టుకొనెదరు? సర్వలోకములను సర్వ జీవరాసులను...సృజించి వానిని కంటికి రెప్పవలె గాచుచుండెడి తల్లివి యమ్మవారని మీరే యొప్పుకొనెదరు కదా! అట్టి దయార్ద్రహృదయ యగు జనని తాను సృజించిన జీవకోటులను భుజింప సమకట్టునా?...తల్లు లెవరైనను బిడ్డల నట్లు పిలుచుకొని తిందురా? ...అమ్మవారి కట్టికోరికయే యున్న... స్వయముగ నారగింపలేదా? ఈఘోరకృత్య మును మీచేతులతో నొనర్చి నరకమ నిష్కారణముగా మీరేల యమలోకమును సంద

గ్నించుట కేగదరు? దేవతలయందు మీకు భక్తి యున్నచో వాని సంతృప్తిపఱచుటకు మార్గములు లేవే లేవా? మీ కన్నబిడ్డల నెవ్వరైనఁ దీసికొని పోయి పట్టపగలు కంఠము నఱకివైచినచో మీ రెంత దుఃఖింతురు? గొఱ్ఱెలు మేకలు దున్నపోతులు మొదలగు జీవులకుమాత్రము బాధయు దుఃఖమును మీకువలెనే యుండునని మీ రెఱుఁగరా?... మాటలాడు శక్తి లేనంతమాత్రముచే నవి బాధ యెఱుఁగవని మీ రూహించుచున్నారా? మాటాడఁగలిగిన మనుష్యులను జంపిన పాతకముకన్న నోరులేని జీవిని జంపిన పాతక మెక్కుడని యిప్పుడైన గుర్తెఱిఁగి పనిచేయుదురుగాక. ఇప్పు డీలోకమున మీరుచేయుచున్న కృత్యము మీకుఁ గేళీవిలాసముగ నున్నను మీ రీలోకమును వదలిపెట్టిన తరువాత నైనను మిమ్ముల నీజీవహింసా మహాపాతకము కట్టికుడుపక పోదు.

—♦ శ్రీకృష్ణుఁడు ♦—

(శిష్ట్లా సూర్యనారాయణశాస్త్రిగారు)

...మహాపురుషుల చరిత్రలెన్నియైనను వ్రాయవచ్చునుగాని ... కృష్ణునిచరిత్ర వ్రాయఁబూనుట దుస్సాధ్యవిషయము. ఇందుకు వ్యాసమహర్షియే తగినవాఁడు ... బకించంద్రచటోపాధ్యాయి లాలాలజపతిరాయిగార్లు...చాలవఱకు వివరించియున్నారు కాని...కృష్ణుని స్వరూపప్రభావములు సంపూర్ణముగాఁ బ్రకాశింపఁబడలేదని తలంచుచున్నాను...శ్రీమద్భాగవత భారతములలో వ్యాసమహర్షి సంపూర్ణముగా వివరించియున్నాఁడు. కాని...మన కా దివ్యభాష...సంపూర్ణముగా గోచరింపకపోవుటచేతను... దివ్యకృత్యములయందు మన కపనమ్మకము కలుగుటచేతను...గ్రహింపలేని స్థితిలో నున్నాము...కృష్ణుని జీవితముతోఁ దత్సంబంధ మహాత్కార్యములతో మిగిలిన మహాపురుషుల జీవితములకుఁ దత్కార్యములకు సంబంధ మేమియును లేదనియు సామ్యమున కవకాశము గూడ లేదనియు...మనము గమనింపవలెను...అల్పబుద్ధులుగల యీకాలపు విమర్శకు లీవిషయమును గమనింపలేకపోవుటచేతనే...భారతార్థ మంతయుఁ దలక్రిందులగుచున్నది...కృష్ణుని స్వరూపమును...ధర్మరహస్యమును గుర్తెఱుఁగకపోవుటచే...భారతమున మహిమాన్వితములైన యమానుషకృత్యము లతిశయోక్తులుగా మూఢవాక్యములుగాఁ బక్షపాతములుగాఁ బ్రక్షిప్తములుగాఁ దలంపఁబడుచున్నవి. భారతకాలములో...మహాపురుషులుగా నెన్నఁబడు వ్యాస శుక భీష్మ ద్రోణ విదుర పాండవ నారద కణ్వ మైత్రేయ సంజయాదులచే శ్రీకృష్ణుఁడు మహాపురుషుఁడుగాఁ బరిగణింపఁబడియున్నాఁడు. కొంద ఱతని ద్వేషులు మాత్రము లేకపోలేదు. ప్రతియుగమునందు మత్సరద్వేషరోషభూయిష్ఠులు ననిమిత్త ..వాదశీలురు...సత్యస్వరూపము నెఱుఁగలేనివారు నగు కొంద ఱజ్ఞానులు మహాపురుషుల ద్వేషించుచుండుట సహజము...

...పండితుల నపండితులు...ధార్మికుల నధార్మికులు...సహజముగా ద్వేషించుచుందురు. సమకాలీనులచే మహాపురుషుఁడుగాఁ బరిగణింపఁబడకపోవుట సహజము... కృష్ణుని జీవిత మలోకసామాన్యమైనదిగాని మానవసహజమైనది కాదని ... కనఁబడుచున్నది...

...వ్యాసమహర్షి ...కృష్ణునిజీవితము నెట్లువ్రాయవలయునో యట్లే వ్రాసెను...

...శాస్త్రిగారు కృష్ణుఁ డుత్తమక్షత్రియుఁడు కాకపోవుటచే...రాజ్యార్హత కలుగలేదనియు నుత్తమక్షత్రియు లెవ్వరు...పిల్లనీయకపోవుటచే నుత్తమక్షత్రియ కాంతల రాక్షసవివాహముచేతనే ... గ్రహించె ననియు నందుచేఁ బెక్కండ్రు క్షత్రియులు ... ద్వేషించిరనియు వ్రాసియున్నారు ... యయాతి శాపముచే యదువునకు రాజ్యాధికారము లోపించెనుగాని ... క్షత్రియత్వము తొలఁగిపోలేదు ... యయాతి దేవయానుల సంబంధము ప్రతిలోమమగుటచేఁ దత్సంతానమునందు క్షత్రియత్వము నశించినదందురా? విజాతియువతియం దుదయించిన పూరుం డసలు క్షత్రియుఁడే కాఁగూడదు. అటువంటి పూరుఁడు కురువంశదీపకుండయ్యెను. యయాతి తన వాక్యము నిరాకరించిన యదువునకు రాజ్యమిచ్చుట కంగీకరింపలేదుకాని కులభ్రష్టుని జేయలేదు ... ఆయదుసంతానము ... శాఖోపశాఖలై చివర కైదువంశములైనది. అందులో రాజ్యార్హత భోజవంశమునం దుండుటచే నావంశమునందలి యుగ్రసేనుఁడు రాజై మధుర రాజధానిగా యదువృష్ణిభోజాంధక కుకురువంశములను బాలించుచుండెను. ...అటువంటి రాజైన యుగ్రసేనుని సోదరుఁడైన దేవకుఁడు స్వసుత దేవకి యాదవ వంశీయుఁడైన వసుదేవున కొసంగెను ... వసుదేవుని యయిదుగురుతోఁబుట్టువులలో... పృథ పాండురాజుభార్య ... శ్రుతదేవ కరూశదేశాధీశుఁడైన వృద్ధశర్మభార్య. వీరికే ... దంతవక్త్రుఁడు జన్మించెను... రాజైన యుగ్రసేను...కుమారుఁడగు కంసునకే ...జరాసంధుఁడు కొమార్తెలనిచ్చెను ... వృష్ణివంశీయుఁడైన... సత్యకుని కుమారుఁడు సాత్యకి. సాత్యకి శ్రీకృష్ణులు సోదరభావముతో నున్నారు. వీరితల్లులు సోదర లేమో! ... వసుదేవు ... కొడుకు ... కృష్ణునకు విదర్భదేశాధిపతి కొమార్తె రుక్మిణి నిచ్చుటకు నిశ్చయించినపు డతని కుమారుఁడైన రుక్మి శిశుపాల జరాసంధాదులకు మిత్రుఁడగుటచే ...శిశుపాలున కీయవలయునను తలంపుతో ... రాజ్యాధికారములేని ... కృష్ణున కిచ్చుట తమ కవమానకరమని ... నిరాకరించెను. ... సంబంధార్హుఁడే కానిచో విదర్భదేశాధిపుఁడు మొదటఁ గొమార్తెనిచ్చుటకు సంకల్పించియుండఁడు. కావున శ్రీకృష్ణుఁ డుత్తమక్షత్రియుఁడు కాఁడనుట కేవల మవివేకము. ... సాధారణముగాఁ బ్రజలు సములతో సంబంధములు సల్పుదురుకాని తమకంటెఁ దక్కువవారని తలంచిన వారితో సంబంధమున కిష్టపడరు ... పదవిలేనివానిఁ బంక్తి కనర్హునిగాఁగూడఁ దలంచువారున్నారు. ఉద్యోగి యనుద్యోగితో సంబంధముచేయుట న్యూనతయని తలంచును. జమీందారు జమీందారుతోనే సంబంధముచేయునుగాని జమీలేని ... శ్రీమంతునితోనైనను ... చేయుట కిష్టపడఁడు. అట్లే ... రుక్మి మొదలైన ప్రాకృతులు క్షత్రియమాత్రుఁడైన కృష్ణునకు మూర్ధాభిషిక్తులైన తమ కన్య నిచ్చుట న్యూనతయని తలంచిరి ... బాల్యప్రభృతి కృష్ణానురక్తయై యున్న రుక్మిణి ... తన్నుం గొనిపోయి వివాహమాడుమని వార్తనంప శ్రీకృష్ణుం డేతెంచి ... శిశుపాల జరాసంధాదులకుఁ దగిన ప్రాయశ్చిత్త మొనరించి ... వివాహమాడెను. తరువాతఁ దనను బతినిగాఁ బడయఁగోరి తపమాచరించిన కాళిందిని నామె పిత్రనుమతి వివాహమాడెను. పిమ్మట మేనత్త ... కొమార్తె మిత్రవిందను ... వివాహమాడెను. కోసలాధిపతి నగ్నజిత్తు

కోఁతు నాగ్నజితి నామె పితృననుమతి వృషభముల మర్దించి వివాహమాడెను. జాంబవంతుఁ డర్పించిన జాంబవతిని ... తండ్రిచే నర్పింపఁబడిన సత్యభామను ... స్వయంవరమునందు వరించి భద్రను వివాహమయ్యెను. మద్రరాజపుత్రి లక్షణను ...మత్స్యయంత్రము భేదించి వివాహమయ్యెను. ... ఈయెనమండుగురుభార్యలలోఁ బితృనుమతిలేక ...స్వీకరింపఁబడిన భార్య యొక్కతెయైనను లేదు. స్వయంవరములలో ... సమావేశమైన రాజు లీర్ష్యాసూయలచే ... మత్సరించుట సంభవించును ... సంగ్రామరహితముగా జరిగిన స్వయంవరములు వేయింటికొక్కటి...

...కృష్ణుం డవతరించి యధర్మప్రవర్తకులైన భూపతుల ... వధించెను. ఆ కారణముచే... ద్వేషించిన రాజులు పెక్కండ్రు గలరు...

శాస్త్రిగారు కృష్ణసాత్యకులు పాండవపక్ష మవలంబించుటచేఁ దమ పూర్వవైరముం దలంచి...కృతవర్మ...కౌరవపక్ష మవలంబించెనని వ్రాసియున్నారు.

.. ఎన్ని బంధుత్వము లేరీతిగా నున్నను ... కౌరవులకుఁ బాండవులకు భేదము గలుగుటతోడనే యాదవు లందఱు నధర్మపక్షీయులైన దుర్యోధనాదులను ద్వేషించి... పాండవులకు సహాయము చేయవలయునని ప్రతీక్షించుచుండిరి. బలరాముఁడుమాత్రము ...సంధియగుటకుఁ బ్రయత్నించి పొసఁగినచో సంతసింపవలయుననియు లేనిచోఁ దమ రేపక్షమునకుం బోవక తటస్థముగా నూరకుండవలయుననియుఁ జెప్పుచున్నందువలన ...తదభిప్రాయానుసారము యాదవు లందఱుఁ దటస్థముగా నుండుటకే తీర్మానించుకొనిరి. ఈకారణముచే ... సహాయము చేయవలయునని తలంచుచున్న ... కృతవర్మ సాత్యకిప్రభృతులకుఁగూడఁ బాండవపక్షమున కరుగుట కవకాశము లేకపోయెను. ఇట్టుండ దుర్యోధనార్జును లిరువురు ... సహాయముకోరుటకు శ్రీకృష్ణుకడ కరిగిరి...

... కృష్ణుఁడు ... 1000000 నారాయణగోపాలుర నొకభాగముగాఁ దన్నొక్కని నొకభాగముగా నేర్పఱచి కోరుకొనుటలో ముం దర్జునున కవకాశ మొసంగెను...నారాయణగోపాలురు వేయివే లున్నను దన కొక్కనికీడు రారనియుం భాగములు సమానముగా లేవనియుం నొక యాక్షేపణ వెలువడునని తలంచి తా నేపక్షమున కరిగినను యుద్ధముసేయననియుం వాక్సహాయము ... చేయుదుననియుఁ జెప్పెను. అర్జునుఁడు కృష్ణుని గోరుకొన్నపిదప యుద్ధముచేయని కృష్ణునికంటె యుద్ధమునం దుపయోగించు మహాబలవంతులైన నారాయణగోపాలురే యుక్తమని దుర్యోధనుఁడు వారిం గొనిచనెను. ... పిమ్మట ... కృష్ణుఁడు సాత్యకిని బాండవపక్షమునకుఁ బంపఁ దలఁచి యక్షౌహిణిసేనతోఁ గృతవర్మను గురుపక్షమునకుఁ బంపి యక్షౌహిణి సేనతో సాత్యకిని బాండవపక్షమునకుఁ బంపెను. యాదవులయం దీతీర్మానమే లేకపోయినచో వారందఱు ముందుగానే పాండవపక్షమున కరిగియుందురు. ఈయవకాశము లేకపోవుట చేతనే... యాదవకుమారు లందఱు సుయోధనాదులయెడఁ గల ద్వేషమును దిగమ్రింగి యూరకుండిరి. కృష్ణుని నేర్పుచే ... సాత్యకి కీయవకాశము లభించెను. సాత్యకి పాండవపక్షమున కరుగుట కవకాశము లభించుటకుమాత్రమే కృతవర్మ కురుపక్షమున కరిగెనుగాని దుర్యోధనోపయోగార్థమై యరుగలేదు.... సాత్యకి పాండవుల కెంతయు నుపయోగకారిగా నుండెను. కృతవర్మ దుర్యోధనునిపక్షమున నిమిత్తమాత్రముగా నుం

డేను. ... ఇది యోద్ధనిపుణు...ల...కృత్యముగాని ... ద్వేషముతోఁ జేసిన కృత్యము గాదు...సంధినిమిత్తమై కృష్ణుఁడు...కరిపురికి వెడలునపుడు సాత్యకిని బిలిచి...సేనతోఁ గూడ నీవు నా వెంటఁ జనుదెమ్ము, అవసరమైనచో నచట...మన కృతవర్మ గలఁడని చెప్పెను...కృష్ణునియందు దుర్యోధనాదు లశక్తదుర్గ్రాహత్వమునకుఁ గడంగినపు డారహస్యము సాత్యకి గ్రహించి ... కృతవర్మను ... సేనాసహితముగా ... సభాద్వారమున నిలిపి... వెలుపలనుండి లోపలికేగి యందర లమాట్టుఁ బెట్టుము, నేను లోపలనున్నవారల కంటె యధికుఁ డాలుడనని చెప్పినపు డతఁడు...ద్వారమునఁ గాచియుండెను... విశ్వరూప సందర్శనానంతరము కృష్ణుఁడు కురుసభనుండి వెడలునప్పుడు సాత్యకి కృతవర్మలు ఖడ్గ హస్తులై యతనిం గాచుకొని చనిరి... కృష్ణసాత్యకు లిరువురు రథమునెక్కి బయలు వెడలినంతవఱకు ఖడ్గహస్తుఁడై జాగ్రత్తగా నటఁ గాచియున్న కృతవర్మను శ్రీ కృష్ణుఁడు ... సస్నేహంబుగా నిలిపి యాఁగినపిమ్మట నతఁడు కౌరవులం గలిసెను ... కృష్ణసాత్యకులమీఁది పగచేఁ గృతవర్మ కురుపక్షమున కలిగినచో ... కాఁగలకార్యము గంధర్వులే తీర్చుచున్నారన్న సామెతగా దుర్యోధనుచేఁ జేయఁబడు కృష్ణబంధనప్ర ... యత్న మద్భుతముగాఁ జేయవలయుండు. అది ... లేకపోఁగా ... తద్ద్రోహము నం దప్రవృత్తుఁడై ... తానెపుడు ... పగదీర్చుకొనఁగలవాఁ డని తలఁచెను? పగనీఁదఁ దలంచినవాని కింతకంటె మంచియవకాశ మేమియున్నది? ... అన్నింటికంటె విశేష మేమనఁగా! యుద్ధములోఁ దన కభిముఖముగా నేతెంచిన కృష్ణార్జునులఁ జూచి కృతవర్మ సంభ్రమాశ్చర్యములతోఁ బలాయనమొనరించుచుండెను. ... యుద్ధానంతరము ... యథారీతి శ్రీ కృష్ణునకుఁ బ్రాణమిత్రుఁడైయుండెను ... కావున ... కృష్ణద్వేషముచేఁ గృతవర్మ కురుపక్ష మవలంబింపలేదు ... రణనీతి ననుసరించి కృష్ణునిచే ... కురుపక్షమునఁ బంపఁబడె. ...

...కౌరవులు కృష్ణుం బట్టి బంధించుటకుఁ బ్రయత్నించినపు డచ్చట...యుద్ధమే యగుచోఁ గృతవర్మ కురుపక్షమే యవలంబింపఁగలఁడని వీరు యభిప్రాయము.

...ఈవాక్యముచే వీరు కృష్ణద్వేషులని...తెలియుచున్నది. పరకీర్త్యసహనమే హేతువుచే జనించినదో తెలియదు.

...కౌరవసభయందలి విశ్వరూపసందర్శన మర్జునునకుఁ జూపించిన ... సందర్శనమువలెఁ గార్యకారి కాలేదనియుఁ గార్యకారి యగునెడల ధృతరాష్ట్రుఁ డర్ధరాజ్య మిచ్చియుండుననియు వ్రాసియున్నారు.

ఈ ... గాథ యబద్ధమని యొకవఱకు వ్రాసి ... తిరిగి కార్యకారి గాలేదని వ్రాయుచున్నారు ... వీరిగ్రంథ మంతయు నీరీతి స్వవచనవ్యాఘాతములతోనే కూడి యున్నది.

...దుర్యోధనుఁడు... బంధించుటకుఁ బ్రయత్నించినపుడు తానొక్కఁడే కాక వివిధాయుధధారులైన విచిత్రరూప లనేకు లున్నట్లు ... నిగ్రహింపఁగలుగఁజేయుటే యిచ్చట ముఖ్యప్రయోజనము. ఇంక నచట విశ్వరూపసందర్శన మనేకవిధములఁ గార్యకారియైనది ... సహాయులుగా నేతెంచి యచ్చటనున్న భూమీశు లావిశ్వరూప...ము చూచి యికఁ బాండవుల జయింపలేమను నిశ్చయాభిప్రాయముతోఁ బ్రాణములయెడ

నిరాశులైరి. ధృతరాష్ట్రుని చిత్తవృత్తి పూర్తిగా మాఱిపోయెను. కాని యర్ధరాజ్యమిచ్చుటకుఁ దనయధీనమునందు లేదు. తనయధీనమునందే రాజ్యమున్నచో దుర్యోధను నింతబ్రతిమాలవలసిన యవసరమే యుండదు. దుర్యోధను హస్తగతమైయుండుటచేతనే యింతశ్రమపడవలసివచ్చినది.

...శాస్త్రిగారు కురుసభయందలి విశ్వరూపగాథ ... కృష్ణుని బంధించుటకు యత్నించిన గాథ ... అసిద్ధములని కృష్ణుఁడు తిరిగి యుపప్లావ్యమున కరిగి ధర్మజునకు ... ఘోరములు దారుణములు నగు నమానుషకర్మలు వానిచేఁ జూపింపఁబడినవని చెప్పెనే కాని తన బంధనప్రయత్నమును విశ్వరూపసందర్శనమును జెప్ప... లేదని వ్రాసియున్నారు.

శాస్త్రిగారు ... తమగ్రంథమున ... తమ్ముఁదా మెట్లుపొగడుకొనియున్నారో యట్లు కృష్ణుఁడు ... తన్నుఁదాఁ బొగడుకొనియుండలేదనుటలో నసత్యము లేదు ... కురుసభయం దమానుషములం బ్రకటించినటులే నంతయు నిమిడియున్నది ... తిక్కన యాంధ్రీకరణమునందుఁగూడ "అతం డశక్తు దుర్జనత్వము సేయంజూచిన నమానుషంబులగువానిం గొన్ని వెడమాయలం బన్ని పెక్కు పోకలం బోయినని" అని వ్రాసియున్నాఁడు. ... మూలమునుబట్టియుఁ దిక్కన రచననుబట్టియు సుయోధనకృతబంధనయత్నము శ్రీకృష్ణుని విశ్వరూపప్రదర్శనము ... కనిపించుచుండ వీరెట్లబద్ధమనుచున్నారో ? ... ఇట్టిబద్ధమనుటకుఁగూడ హద్దులేదు కాఁబోలు?

... కృష్ణుఁడు కర్ణు...నికి జన్మరహస్యమును జెప్పి ... పాండవులఁ గలియుమని బోధించి యావత్సామ్రాజ్యాధిపత్యమున కాసగొలిపి...ద్రౌపదీపరిగ్రహణమునకుఁగూడ నవకాశమొసంగెను...యావచ్ఛక్తిని వినియోగించి ... చెప్పెను. కర్ణుఁడు సమ్మతింప లేదు ... శ్రీకృష్ణుఁడు యావత్ప్రపంచమునకు నిరాశకరమై కురుపాండవయుద్ధమే రీతినైనను దప్పిపోవలయునని విశ్వప్రయత్నము గావించెను గాని ప్రయోజనము లేదయ్యెను.

... శాస్త్రిగారు కృష్ణుఁడు పాండవపక్ష మవలంబించుట బలరామునకు ... సకలబంధుజనులకు నసమ్మతముగ నుండెనే యాదవులు కూడ నొక్కఁడైనను యుద్ధమునందు జోక్యము కల్పించుకొనలేదని వ్రాసియున్నారు.

... కంసుఁడు వధింపఁబడినది మొదలు సకలయాదవులు శ్రీకృష్ణుని భగవంతుని వలెఁ బూజించుచు నతని ప్రాపుచేతనే ప్రపంచమున కజేయులైయుండిరి. ప్రతియాదవుఁడు శ్రీకృష్ణుని వాక్యమే వేదవాక్యమని నమ్ముచుండెను. ... ద్వేషించినయాదవుఁడు మందునకైన లేఁడు. ... అర్జునుఁడు కృష్ణసహాయమును యాచించుట ... కు ముందే యాదవు లందఱు శ్రీకృష్ణబలరామ సహితులై యుపప్లావ్యమునఁ గార్యాలోచనమగ్నులైరి. ... సాహాయ్యము చేయఁదలఁచిన నిరువురకుఁ జేయవలయుననియు లేనిచోఁ దటస్థముగా నుండవలయుననియు ... నిశ్చయించుకొనిరని ... తెలియుచున్నది. ఈ హేతువుచేతనే ప్రద్యుమ్నాది కుమారు లందఱు యుద్ధములోఁ బాండవులకు సాహాయ్యము చేయుట కవకాశము లేకపోయెను గాని కృష్ణుఁడు పాండవపక్ష మవలంబించుట వారి కసమ్మతముగా నుండుటచేతఁ గాదు. యుద్ధానంతరమున శ్రీకృష్ణుఁడు ద్వారక కరిగి

నపుడు యదువృష్ణిభోజాంధకు లందఱు దేవతలు మహేంద్రునివలె ... పూజించిరి.... ద్వేషించినవారి కృత్యము లిట్లుండునా? ...

... శూరాగ్రేసరు లందరు నేకమై సైంధవుని రక్షించుటకును నర్జును ప్రతిజ్ఞా భంగము గావించుటకును బూనియున్న తరుణమున ... కృష్ణుఁడు మాయాతిమిరముచే సూర్యుని మఱుఁగుపఱిచి సైంధవుం జంపించెను. ... కృష్ణుఁ డిట్లు మోసము చేయుట యయుక్త ... మని కొందఱాక్షేపించుచున్నారు.

... శత్రువినాశనమున కుపాయముగల్పించుట యుత్తమసారథిధర్మమే ... మాయాతిమిరప్రయోగ మతని దివ్యయోగసత్త్వముచే నైన యమానుషకృత్యము. మానవ సాధ్యమైనది కాదు ... ఆసమయంబున శ్రీకృష్ణుఁ డీతంత్ర మవలంబించు టత్యావశ్యకము ...

... ధర్మరహస్యజ్ఞుఁడు ... కృష్ణుఁడు ... పాండవపక్షమున నిలిచి ...తత్తదవసరములం దుపాయ ముపయోగించెను. భీష్మాదు లుత్తములైనను నధర్మపక్షమునం గుండుటచే ... హతులైరి ...

కృష్ణు నిందింపఁబూనుటకు ముం... దుత్తమోత్తముఁడు భగవద్గీతాకర్తయు నైనవాఁ డక్రమప్రవర్తన కంగీకరించునా యని శంకింపవలయును. గీతాకర్తృత్వముచే భగవంతుఁడే యని తెలియఁబడుచున్న కృష్ణుని కృత్యము లధర్మయుక్తములని తలంచుట కేవల మవివేకము. ధర్మరహస్యమెఱుంగని మన కామహాపురుషుని యద్భుత కృత్యము లధర్మములవలెఁ గాన్పించుచున్నవి.

భీమునిచే నూరుభంగము గావింపఁబడిన దుర్యోధనుఁడు కృష్ణుని దూషించుచుండ విని చింతించుచున్న భూపతులం జూచి కృష్ణుఁడు పాండవపక్ష మధర్మయుక్తము గాదనియు యుద్ధమునందు మీ కధర్మశంక లేదనియు దుర్యోధను వాక్యములు గణనార్హములు కావనియుం మీచే నేయే యధర్మములు గావింపఁబడెనని మీరు తలంచుచుంటిరో యాయా యధర్మముల నన్నింటి నాయందిడి ... తదనంతరకృత్య మాలోచింపుఁడనియుఁ జెప్పి వారిచింత మాన్పెను ... శాస్త్రిగారు "కృష్ణుఁడు సిగ్గులేక తన తప్పులకుఁ దావ. పశ్చాత్తాపమునొందుచున్న రాజులఁ జూచి మీచే నన్యాయ్యముల నన్నింటిని జేయించిన పాపాలభైరవుండను నేననుటమాత్రము సమయస్ఫూర్తిగానున్నది" అని వ్రాసియున్నారు.

సోదరుఁడు ... జ్ఞానియు నగు బలరాముఁడే కృష్ణుని స్వరూపము గ్రహింప నేరక కర్మకర్తృత్వము నెఱుఁగుటకై జనులు కడ కరిగి క్రుపడ నస్త్రదాదులనుగుఱించి విచారింపవలసిన యావశ్యకతే లేదు. కాని పంచమవేదమునం బ్రసిద్ధినొందిన భారతమున కీటువంటి విమర్శకు లుద్భవించుటమాత్రము కడుంగడు శోచనీయము.

... దుర్యోధనుఁ డందఱు గతించిన వెనుక నవమానముతో ...జీవించియుండుట కంటె యుద్ధమునం జచ్చుటే యుత్తమమను నిశ్చయముతో ... పోరాడ నీషచ్ఛాంత భావముఁబొందిన భీమసేను శత్రుజారి కొప్పగించి ... చూచుచు శ్రీకృష్ణుం డూరకుండునా? ఈనఁగాచి నక్కలకు విడుచునా? ... దుర్యోధనుఁడు సభలో ద్రౌపదిని దన కుఱువెక్కుమని సూచించినపుడు ... తొడలు విఱుగనడఁతునని ప్రతినగావించిన

భీముఁడు సమయ మెఱిఁగించినప్పుడు . . . మొద్దిడుకొనునా? యుద్ధసమయమునం దీవిషయము భీమునకు మఱపునందు లేదు. అయినను గదాయుద్ధమునఁ దద్వైరుద్ధము నాభి కధఃప్రదేశమునఁ గొట్టుట యుక్తమా? లేక యయుక్తమా? ప్రతిజ్ఞానుసరణముగా నిపుడు కొట్టవలయునా? కొట్టఁగూడదా? . . . కర్తవ్యమేమియని విచారించుచు శ్రీకృష్ణాభిప్రాయము గ్రహించి . . . తొడలు విఱుగనడఁచెను . . . తొడలు విఱుగఁగొట్టనిచోఁ బితృపితామహాదుల గతులకుం దప్పుదునని ప్రతిజ్ఞ గావించియున్న భీముఁడు యుద్ధమునందే . . . విఱుగఁగొట్టక మఱెప్పుడు గొట్టును? యుద్ధములో నూరుభంగము చేయుదనని . . . న ప్రతిజ్ఞను న అది యాప్రదేశమును గాచుకొనకుండుట దుర్యోధనుదోషమే కాని భీమునియందు దోషము లేదు . . . ఈహేతువుచే . . . కృష్ణుని సంజ్ఞ నిమిత్తమాత్రమే . . . కృష్ణుఁడు సూచింపకున్నను మఱియొకనిమిత్తమునకైనను భీముఁ డూరుభంగము చేసియుండును . . . కావున . . . కృష్ణుని కృత్యములో నధర్మము లేశమేనియు లేదు.

. . . యుద్ధములో . . . దుర్యోధనుఁ డవలంబించిన యుపాయములకు జేసిన కృత్యములకు మితిలేదు. అయిన నొక్కటియు సఫలము కాలేదు . . . కృష్ణుని సామర్థ్యముచే నటాపంచలైనవి సాధారణముగాఁ బ్రపంచములో నోడినవారు గెలుపొందినవారిప్రయత్నము లన్నియు నన్యాయభూయిష్ఠములని . . . వాపోవు టాచారమే . . .

శాస్త్రిగారు పుత్రశోకాతురయగు గాంధారి కృష్ణుని శపించుటలో నీక ముప్పది యాఱువత్సరములకు నీవు మృతినొందుదువనుట యుక్తముగా లేదనియు నాక్షేపించుచున్నారు. . . . గర్భతాడనసమయమున వ్యాసుఁ డడిగినట్లుగానే "నీవింత యవ్యక్తముగాఁ బలికితి వేమమ్మా? ముప్పదియాఱువత్సరములని గడువుంచకపోతే నిప్పుడే నీవు మీవా రందఱు నొక్కపర్యాయమే నశించిపోవుదురుగాకయని శపించినచో నన్నిచిక్కులుఁ దీఱిపోవునుగదా" అని శాస్త్రిగారుగూడ నడిగిన గాంధారి యేమిసమాధానము చెప్పునో?... రెండుపక్షములకు సమానబంధువైన కృష్ణుని యుపేక్షచేతనే యిటువంటి విపత్తు తనకు సంభవించినదని . . . గాంధారి కృష్ణుని మితిమీఱిన దుఃఖముతో నికముప్పది యాఱువత్సరములకు నీవు మీవా రందఱు నిట్లే మడియుదురని శపించెను. ఇటువంటి శాపవాక్యములు . . . కోపావేశపరవశులైనవారిచేఁ బలుకఁబడుచుండును. ఇటువంటి వాక్యములకు ముఖ్యముగా స్త్రీలు ఱంపాలు. మితిమీఱిన కోపమునొందిన స్త్రీ విరోధిని మూడుదినములలోనో యేడుదినములలోనో . . . మూడేండ్లలోనో యేడేండ్లలోనో మృతినొందుదువనియును లేక సర్వనాశన మగుదువనియు శపించును. అట్లే గాంధారియు . . . ముప్పదియాఱువత్సరములకు మృతినొందదువని శపించెను. విధినిర్దిష్ట . . . ముత్తవపతివ్రతయగు గాంధారిచే నప్రయత్నముగాఁ బలుకఁబడెను . . .

. . . శాస్త్రిగారు . . . కృష్ణుఁడు . . . పలుమాఱు చూపు విశ్వరూపము జ్ఞానుల విషయములో నెట్టున్నను శత్రుపక్షమునం దది యింద్రజాలముగానే కాన్పించును గదా యని వ్రాసియున్నారు.

ఈకాలములోఁ గవులమని . . . కొందఱు . . . ధనార్జనమే ప్రయోజనముగా నేవియో యర్థరహితములై యనుపయోగకరములై యవినీతికారకములైన గ్రంథముల వ్రాసి . . . న . . . రీతి శ్రీకృష్ణుఁడు విశ్వరూపనాటకము ధనమార్జించుటకై . . . పలుమాఱు ప్రకటించుచు . . . సంసారయాత్ర సాగించియుండలేదనుటలో సంశయములేను

... ప్రతివిశ్వరూపప్రదర్శనమునకు .. ప్రయోజనము గలదు. దివ్యయోగ సామర్థ్యముగల కృష్ణుం డమానుషములచేఁ దీర్పవలసిన కార్యములందుమాత్రమే యటువంటి దివ్యాద్భుతములను బ్రదర్శించెను ...

కృష్ణుఁడు లోకకల్యాణార్థ మవతరించి ధర్మస్థాపనార్థమై లోకకంటకుల ... వధించి ధర్మరహస్యము బోధించి ... గీతను ... ప్రసాదించెను ...

శాస్త్రిగారు యాదవనాశన మైనది మొదలు మృతుండగునంతవఱకు నైన కృష్ణుని కృత్యములవలన నతనియందు సంపూర్ణమానవత్వము గోచరించుచున్నదనియుఁ దప స్సేమియుఁ జేయలేదనియు నత్యాసన్నమరణముగూడ దెలియంగఁడనియు నేమేమియో ... వ్రాసియున్నారు. యాదవనాశన మైనది మొదలు మృతుండగునంతవఱకే కాక జన్మప్రభృతి ... మానవత్వము ... ప్రకాశించుచున్నది. మానవుఁడైనవానికి ... దేవత్వము ప్రకాశింపదు ... మరణపర్యంతము దేహసంబంధ ప్రారబ్ధకర్మ విడువదు. కాని ... జ్ఞానిమాత్రము నిత్యతృప్తుఁడై ... కర్మలయందుఁ బ్రవర్తించుచున్నవాఁడైనప్పటికి ... ఫలకాంక్ష లేనివాఁడై ... సుఖదుఃఖముల నంటక జీవించును ... లోకసంగ్రహార్థమై చేయు కర్మలు రాగద్వేషాదులతోఁ గూడియున్నట్లు కనఁబడు ... ఆ ... రహస్యము లజ్ఞానుల కవగతములు గాక ... వా రజ్ఞానులని నిందించుచుందురు ... పైకి .. ప్రాకృతులవలెఁ గనఁబడుటచే వారిని లోకము గ్రహింపకపోవుటలో వింతలేదు ... యథార్థతత్త్వము గ్రహింపలేక యతఁ డింద్రజాలపురుషుఁడని ... తలంచినవారు కృష్ణునికాలములో ననేకు లున్నారు. ఇఁక నీకాలములో .. గ్రహింపలేకున్నారనుటలో నాశ్చర్య మేమి? ... కృష్ణుఁడు మరణ మాసన్నమగుచున్నదని యెఱింగించుచో వసుదేవుం డప్పుడే గతాసుం డగునని ... యాదవశూన్యమైన ద్వారకలో నొంటి నుండలేక గాన ... తపస్సు చేయుమనని ... ప్రదక్షిణనమస్కారము లాచరించి యరణ్యమునకుం జని ... సమాధినిష్ఠుండై ... శయనించి ప్రాణభ్రాంతిమై నొక కిరాతుఁ డమ్ము వదల నది తాఁకి దివి కేగెను.

... యోగసామర్థ్యముగలవాఁడనుట సత్యము. భగదత్తు నారాయణాస్త్రము శ్రుతాయుధుని గద ... భీష్మద్రోణకర్ణాదుల ... దివ్యాస్త్రములు శ్రీకృష్ణశరీరముం దాఁకి యోగబలిమి వ్యర్థములైనవి ... ఈ హేతువులచే ... కృష్ణుం డనేకజన్మపరంపరార్జిత ... దివ్యశక్తిగలవాఁడని .. తెలియుచున్నది.

మహాపురుషుల చరిత్రల ... సమర్థులైనవారుమాత్రమె వ్రాయఁబూనుట యుక్తము. చారిత్రకదృష్టితో విమర్శింపవలయుననుటలో నాక్షేపణ లేదు కాని ... చరిత్ర గ్రహించుటలోనే కష్టమున్నది. మహర్షియు ... సమకాలికుఁడు నగు వ్యాసుఁడు కురుపాండవచరిత్ర చారిత్రకదృష్టితోనే వ్రాసియున్నాఁడు ... అనవరతవరదృష్టిగల మనకు శ్రీకృష్ణ చరిత్రలోఁ జారిత్రకదృష్టి వేఱనియు వేదాంతదృష్టి వేఱనియుఁ మహత్త్వదృష్టి వేఱనియుఁ బలువిధములుగాఁ గనఁబడుచున్నది. కాని చారిత్రకదృష్టి వేఱే లేదు. అయిదువేలవత్సరములనాఁటి దేశస్వభావము మతాచారవ్యవహారములు సంఘపుఁ గట్టుబాట్లు మహాపురుషుల దివ్యశక్తిసామర్థ్యములు ధర్మాధర్మములు మొదలైన విషయము లేమాత్రమైనను దెలిసికొనక ... విమర్శింపఁబూనుట దుస్సాహసము...

—♦ బ్రాహ్మణేతరోద్యమము ♦—

... దీనికిఁ గారణభూతులు కొంతవఱకు బ్రాహ్మణులే యని చెప్పవచ్చును ... దానంజేసి బ్రాహ్మణేతరసోదరులు పెక్కురందఱుఁ జేరి యుద్యమాభివృద్ధి గావించిరి. పత్రికలు స్థాపించియు సమాజముల నేర్పఱచియుఁ దేశమంతయుఁ బ్రబోధము గావించిరి. బ్రాహ్మణులు తమజాతికి ద్రోహము చేయుచున్నారని తెలిసికొనిరి. తమజాతి యభివృద్ధికిఁ దగినమార్గము లన్నియుఁ సంతరించుకొనిరి. వారియందసూయాభావము నొందిరి. ఆది మొదలు ధర్మశాస్త్రకర్తలగు ఋషులవఱకును బ్రాఁకినది. బ్రాహ్మణజాతికంతకును నింద వచ్చినది. ఎంతమంచివాఁడైనను బ్రాహ్మణుఁడన్నచో నధముఁడుగాఁ జూడఁబడుచున్నాఁడు ... ఇంగ్లీషువిద్య వచ్చినవెనుక వేదశాస్త్రాది విద్యలు నశించినవి. బ్రాహ్మణ్యము చెడిపోయినది. నీచజాతివాఁడును బ్రాహ్మణబాలుఁడును బియేపరీక్షం గృతార్థులగుదురు. ఉభయులకును సమానజ్ఞానమే యుండును. వీఁ డెక్కువవాఁడు వీఁడు తక్కువవాఁడను భేదము వారికిం గల్పించుట కవకాశము లేకపోయినది. కొంచెమింగ్లీషుముక్కలు చదివినమాత్రాన దుష్కులజుఁడయిన బ్రాహ్మణబాలుఁడును వేలకొలఁది వరశుల్కములు తీసికొనుచున్నాఁడు. ఎంతసత్కులజుఁడైన బ్రాహ్మణుఁడును వేలకొలఁది కట్నములిచ్చి వానికిఁ గన్య నిచ్చుచున్నాఁడు. బ్రాహ్మణబాలుఁ డీయింగ్లీషు విద్యవలన స్వధర్మము మఱచిపోయినాఁడు. సంధ్యావందనము రాదు. పరిషేచనము తెలియదు. ఆచమనమైనఁ జేయఁబోఁడు. శౌచము మున్నే లేదు. బాహ్యమునకేగిన వస్త్రములతోనే బూట్సు విప్పక టోపి తీయక కోటుచేలతో భుజించుచున్నాఁడు. కొందఱు బ్రాహ్మణులు ... సురాపానము చేయుచున్నారు. ఇట్టి నామమాత్రబ్రాహ్మణులను బ్రాహ్మణేతరసోదరులు నిందించిరన్న దోషమేమి? ఇట్లున్నది బ్రాహ్మణుల స్థితి. ఇట్టిచో నీయుద్యమము పుట్టుట సహజమే. దీనివలననైన బ్రాహ్మణులు బుద్ధిగలిగి పూర్వాచారముల నవలంబించి తమవిద్యలం జదివి ... వృత్తులం గల్పించుకొని దేహయాత్రం జేసికొనుట యుచితమని తలంచుచున్నారము.

ఓసికడుపా! నీ వెంతదానవే? నీ కుచ్చనీచములు లేకపోయెనుగదే! ఎంతవారినైన నీవశము చేసికొని వారి బుద్ధులు మార్చివేయుశక్తిగలదానవైతివి. వైదికకుటుంబములలోఁ బుట్టి తరతరంబులనుండి వేదశాస్త్రాధ్యయనము చేయుచుఁ బ్రఖ్యాతిం గాంచిన వారికైన దుర్బుద్ధులు ఘటించుచుంటివి. ఇట్లు చేయుటకన్న నీ విన్ని నీళ్ళు ద్రావి తృప్తి నొందరాదా? నీ ప్రభావముచేతనే మహానుభావు లెందఱో తమబాలురకు వేదశాస్త్రములు చెప్పింపక హూణవిద్యం జెప్పించి నిందితులగుచున్నారు. కులోచితధర్మముల నేటఁ గలుపుచున్నారు. వర్ణసంకరము చేయించు ... చున్నారు. వీరే బ్రాహ్మణజాతి కంతకును విషము పెట్టినట్టివా రగుచున్నారు ... ఎచ్చోటనైన వేదము చదువువాఁ డొక్కఁడును గానరాఁడు. ఎక్కడఁ జూచిన ఘట్టుఘారము శిఖండిఘారమే వినవచ్చుచుండును ... ఇట్లే మనవా రందఱు నిపుడు నీచసేవాద్రవ్యమున కాసించి కులోచితధర్మములం బరిత్యజించుచున్నారు. గొప్పవా రిట్లు చేయుటం జేసి తక్కినవారు వీరి నాశ్రయించుచున్నారు. ఇట్లుచేయక తమ విద్యలం జెప్పించినయెడలఁ దమ తాతలుఁ దండ్రులుఁ దాము నెట్లు జీవించిరో తమపుత్రు లట్లు జీవింపకపోదురా? ఇట్టి నీచసేవాసక్తి వీరి కుద

యించుట కాలమహిమ కాని మఱియొక్కటి కాదు. కలౌ పంచసహస్రాణి జాయతే వర్ణసంకరః.

బ్రాహ్మణులారా! మీరు మీ విద్యల నుజ్జగించి యింగ్లీషు నభ్యసించి సేవావృత్తి నవలంబించుట యుచితముకాదు ... వేదశాస్త్రములు చదువుచు లోకవ్యవహారజ్ఞానార్థ మించుక పురాణవిద్యంగూడఁ జదువఁదగినదియే. కవిత్వము నేర్చి గ్రంథములు రచించి జన్మస్థలమున ధనమార్జించుకొని జీవింపవచ్చును. మఱియెన్నియో మార్గము లున్నవి. సేవావృత్తిమాత్రముఁ గోరి మీరు బ్రాహ్మణేతరసోదరులతో విరోధమం బూనకుఁడు. వారెల్ల సేవచేసి మీరు మీవృత్తిలోనున్న మిమ్ముఁ బూజింపక మానరు. మీకు ధనమునకును లోపముండదు.

బ్రాహ్మణేతరసోదరులారా! పూర్వము బ్రాహ్మణులెల్లరును వేదశాస్త్ర శ్రౌతాది విద్యల నభ్యసించి దేశక్షేమాభివృద్ధికై సర్వదా తపస్సు చేయుచుండువారు. అట్టివారి జీవనోపాధికై వారికే దానధర్మములు చేయవలయునని ఋషులు ధర్మశాస్త్రములు చేసియున్నారు. పూర్వులు భక్తిపూర్వకముగా వారిని బూజించుచుండువారు. ఇట్లున్న మీరు నట్లే చేయుచుండుఁడీ! ఇట్టిచో బ్రాహ్మణులకే దానధర్మములు చేయవలెనని వ్రాసిన పూర్వులు పక్షపాతులు గారని మీరు తెలిసికొందురనియే నా నమ్మకము. ... మీవలెనే యుద్యోగముల కాసించి మిమ్ము నధఃకరింపనెంచినవారిని నీచవృత్తులు చేయుచు మద్యమాంసములు సేవించువారిని మీరు గౌరవింప నక్కఱలేదు. వారు మీనిందకుఁ బాత్రులే. వారిని మీ రట్లుచేసినను మాకు సమ్మతమే. కాని సర్వశబ్దము మాత్రము మీ రుపయోగింపకుందురుగాకయని కోరుచున్నాను. మీరిట్లు చేయుట కేవలము మీసంఘమునకే లాభముకాదు. ఇందువలన బ్రాహ్మణసోదరులు బుద్ధిగలిగి దురాచారములం బరిత్యజించుకొని వారివారి విద్యలం జదివి కృతార్థులగుదురు గాక. కావున మీయుద్యమ ముత్తమోత్తమమనియు నుభయతారకమనియు నమ్ముచున్నాను. (వజ్రాయుధము)

— ♦ కవిసోముని నిర్యాణము ♦ —

శ్రీ వాజపేయయాజుల రామసుబ్బరాయఁడుగారు.

ఉ. కమ్మనియాంధ్రభాష నుడికారమునొంపు రసంబుపెంపు వా
క్యమ్ములయింపు శబ్దగుణమందునఁ గల్గెడునిగ్గుజంపు నీ
సొమ్ము లటంచు నెంతుఁ గవిసోముఁడ! త్ర్యంబకరాయ! నీవుస్వ
ర్గమ్మున నున్నదివ్యకవికాండము నోడఁగఁజేయ నేగితే?

ఉ. అంతటివాఁడ వీవు కల మందుకొనన్ దలపోయువేళ నీ
స్వాంతమునందుఁ బద్యములు పర్విడు జాహ్నవిపోలెఁ బొంగి య
త్యంతపవిత్రభావసముదంచితమై తనరారు నీ నుడుల్ —
ఎంతటివాఁడవో తెలియ నెవ్వరి కౌను ధరాతలమ్మునన్?

సీ. ఆశుధారాకవిత్వంబు నందుకొన్న, నెదురుగా నిల్వఁగలఁడె వాణీశుఁడైనఁ
గాని నీకుఁ జిరాయువు గల్గదంచుఁ, జింతసేయుదు నెవ్వేళ స్వాంతమందు.

శా. జ్ఞాతజ్ఞేయుఁడ వైతి వీవు, విమలజ్ఞానంబు నీసొమ్ము, నీ
చేతం బాతతభోగజాతములపైఁ జెందెన్ విరాగంబు, లో
కాతీతుండవు, బాల్యమంద యిటు ధీరాగ్రేసరుండై, తెలన్
శ్రోతవ్యం బెది నీకు నాకడ? మనస్తోషంబునం బొందుమా. 32

తే. జ్ఞాననిధి యయ్యు ఘనతపశ్శాలి యయ్యు
నీదుజనకుండు నీయట్లు నిరుపమాన
పూర్ణకామత్వభాగ్యంబుఁ బొందఁ డనఘ!
ధన్యుఁడవు నీవు మౌనిమూర్ధన్యమాన్య! 33

క. నీగురునికంటె నధికుని
గా గణియింత్రు నను జనులు జ్ఞానమునందున్.
భోగేచ్ఛాత్యాగమున
యోగీశ్వర! నీ వధికుఁడ వోగి నాకంటెన్. 34

తే. పూర్ణమతి వైననీచేతఁ బొందఁబడియెఁ
బొందఁదగినది సర్వంబు భూసురేంద్ర!
పడవు దృశ్యంబునం దీవు, భ్రాంతి నింక
విడువుమా నిక్కువముగ ముక్తుఁడవు నీవు. 35

సీ. అని మహాభాగుండు జనకుండు బోధింప
శుకయోగి పరమవిశుద్ధవస్తు
వందు విశ్రాంతుఁడై యపగతశోకభ
యాయాసుఁడై సంశయంబు లుడిగి
మేరుశృంగమునకుఁ జేరి యం దయుతవా
యనములు పరమనిష్ఠాన్వితుఁడయి
నిర్వికల్పసమాధి నిలిచి యస్నేహదీ
పంబుచందమున నిర్వాణ మంది

తే.గీ. మోహదృశ్యోన్ముఖత్వముల్ మోసు లడఁగఁ
బరమపావన మగుబ్రహ్మపదమునందు
నంబునిధియందు సలిలకణంబువోలె
నఖిలవాసనలను వీడి యైక్య మందె 36

వ. అనియిట్లు శుకాఖ్యాయికం దెల్పి యత్తపోనిధి దాశరథి కిట్లనియె.

తే. ఇద్ధచారిత్ర! శుకమహాని కెంతమాత్ర
మనసులోపలి సందేహమలము తుడుచు
టవసరంబయ్యె నీకును నంతమాత్ర
మవసరంబగుఁ గాన భయంబు వలదు. 38

వ. అని వెండియు నచటి సంయమీంద్రుల నుద్దేశించి 39

—• విశ్వామిత్రుఁడు శ్రీరాము నాత్మజ్ఞుగా నిర్ణయించుట •—

ఆ. మునివతంసులార! మన రామచంద్రుండు
తెలియఁదగిన దెల్లఁ దెలిసినాఁడు.
కాన నితని కించుకయు రుచింపదు భోగ
పటలి ఘోరరోగపటలివోలె. 40

చ. ఎవనిమనంబు భోగముల నించుకయుం రుచినందకుండు నా
ప్రవిమలమానసుం దలఁపవచ్చును దత్త్వమెఱుంగువానిఁగా.
నెవనిమనంబు భోగముల నెంతయుఁ గోర్కివహించు నాతఁ డెం
త విబుధుఁడైన నిక్కముగఁ దత్త్వమెఱుంగనివాఁడయౌఁగదా! 41

తే. భోగవాసనచేఁ బెంపుఁబొందు బంధ
మది యడంగిన నదియును నడఁగిపోవు.
వాసనాదార్ఢ్యమే భవబంధ మండ్రు,
అది యడంగుటయే ముక్తి యండ్రు బుధులు. 42

తే. విషయవాసన యెంతెంత వీడుచుండు
బంధ మంతంతమాత్రంబ పట్టువదలు.
అది సమగ్రంబుగా నాశమందెనేని
పూర్ణమోక్షంబు గాంచును బూరుషుండు. 43

తే. కొంత శ్రవణంబుచేసినఁ గుదురవచ్చు
నాత్మ యిట్టిది యట్టిది యనెడు తెలివి.
కాని విషయాళి వైరాగ్యకలనఁ గనుట
బహుళకష్టైకసాధ్యమై పరఁగుఁజుండు. 44

ఉ. కావునఁ గీర్తిమున్న యినకారణముల్ వెలిగాఁగ సర్వభో
గావళులం దొకింతరుచి నందకయుండుమహాత్ము లీభువిః

కేవలతత్త్వదర్శనులు, జ్ఞేయ మెఱింగినవారు, పండితుల్,
జీవితమందె మోక్షమును జెందినవారలు, ధీరు, లున్నతుల్. 45

ఆ. ఎంతదనుక బ్రహ్మ మెఱుఁగంబడకయుండు
నంతదనుక నరులయాత్మయందుఁ
బొడమ దించుకయును భోగవైరాగ్యంబు
చవిటినేలఁ దీవ చందమునను. 46

తే. అట్లుగావున శ్రీరాము నాత్మ మెఱుఁగు
వానిగా నిర్ణయించితి మౌనులార!
తా నెఱింగినయద్దియే తత్త్వమనుచు
సన్ముఖంబున నెఱిఁగి విశ్రాంతిఁ గాంచు. 47

ఉ. ఈతనిబుద్ధి యిప్పుడు సమీక్షణముం బొనరించుఁ గేవలా
ద్వైతసుఖానుభూతియును ద్వైతనిరాసము, నిందు కిమ్మహా
చేతుఁడు యోగివర్యుఁడు వసిష్ఠమునీంద్రుఁడు బ్రహ్మభావన
ద్యోతితపుణ్యమూర్తి తగుయుక్తి వచించెడుఁ గాతఁ బ్రీతితోన్. 48

చ. ఇతఁడు కకుత్స్థవంశమున కెల్ల గురుండు నియామకుండు సం
తతవిమలాశయుండు పరతత్త్వవిదుండు సమస్తసాక్షి వా
క్పతురుఁడు తా నెఱింగినది సర్వము గ్రొంకక తేటతెల్లగా
నితరులకున్ వచింపఁగలయిద్ధమనీషి సమర్థుఁ డన్నిటన్. 49

వ. అని వచించి విశ్వామిత్రుండు వసిష్ఠముని నుద్దేశించి యిట్లనియె.

శ్రీరామునకు జ్ఞానోపదేశ మొనర్పుమని
విశ్వామిత్రుఁడు వసిష్ఠుని గోరుట.

ఉ. జ్ఞాపక మున్న దే విబుధగణ్యమతీ! మును నీకు నాకు స
ద్వ్యాపకవేళఁ జేకుఱినపాటువిరోధ మడంపఁగోరి ము
న్నా పరమేష్ఠి మౌనులసమక్షమునన్ నిషధాద్రిసానువం
దేపరమోపదేశ మిడె నెంతయుఁ గూర్మి నదెల్లఁ దెల్లగన్. 51

చ. అతఁ డపు డానతిచ్చినమహత్తరబోధము సర్వలోకసం
తతికి హితంకరంబయి తనర్చును గాని నెఱింగినంతనే
సతతనిరూఢగాఢతరసంసృతివాసన లెల్లఁ బద్మినీ
పతి యుదయింపఁ జీఁకటులభంగి నడంగు నసంశయంబుగన్. 52

క. కావునఁ దదోర్థము భూ
దేవోత్తమ! వేగ నానతిమ్ము త్వదీయాం
తేవాసి రాముననుఁ ద
ద్భావము విశ్రాంతిసుఖముఁ బడయుటకొఱకై. 53

తే. ఇది మహాకష్టసాధ్యమం చెంచవలదు
రామచంద్రుండు కరము నిర్మలహృదయుఁడు
ముకికి యొక్కింతయును లేనిముకురమందు
సుకరముగఁ గానుపింపదే మొకమునీడ. 54

క. అదె సుజ్ఞానం బయ్యదె
సదమలశాస్త్రార్థ మదియె సత్పాండితి యె
య్యది వైరాగ్యవివేకా
భ్యుదయము గలశిష్యజనున కుపదిష్ట మగుఁ. 55

తే. అనఘ! అవిరక్తునకు నశిష్యునకుఁ దెలుపు
బోధ మపవిత్రభావంబుఁ బొందుఁజుమ్ము
శ్వానచర్మవినిర్మిత మైనభస్త్రి
యం దిడిన ధేనుదుగ్ధంబుచందమునను. 56

తే. నిర్భయులు వీతరాగులు నిరభిమాను
లఘువిదూరులు నక్రోధు లాత్మనిష్ఠు
లగుభవాదృశు లుపదేశ మాచరింప
మనసువిశ్రాంతి తోడ్తోడఁ గనుట యరుదె. 57

క. అని గాధితనయుఁ డాడిన
ననఘాత్ములు వ్యాసనారదాదిమునీంద్రుల్
ఘనముగ నయ్యర్థంబునె
యనువాద మొనర్చి పొగడి రమ్మునినాథున్. 58

తే. అంత భూకాంతుపార్శ్వమం దర్హపీఠిఁ
గూరుచున్న వసిష్ఠుండు గురుమహుండు
బ్రహ్మపుత్రుండు రెండవబ్రహ్మ వోలెఁ
బలికె సుమధురగంభీరభాషణముల. 59

అయిదవ భాగము

—♦ సృష్టిచిత్రము మున్నగు పరమార్థవిచారము ♦—

ఒకగాలి కుసిళ్లు బయలుదేరును. ఒకకాలమున నీఁగలు మెండగును. వేఱొక యెడను వివిధములగు కీటకము లుత్పత్తియగుచుండును. ఆయాజంతువుల కనుకూలమగు వాయువు మాఱఁగనే యవి యన్నియు నశించును. స్వల్పావయవములు స్వల్పాయుర్దాయముఁ గలవగుటచే నట్టిజంతువుల కనుకూలముఁ బ్రతికూలము నగు సంయోగములు తఱచు కలుగుచుండును. రూపము బలము నాయువు నధికమైనకొలఁది నట్టి జంతు వుత్పన్నమగుట కవసరమగు పంచభూతసంయోగమగుట కొన్ని వేల సం॥ల కొకసారి కలుగుచుండుననియు నవి నశించుట కవసరమగు మార్పు నిటులనే విశేషకాల వ్యవధిమీఁదఁ గాఁగలదనియు దానినే మనవారు ప్రళయకాలమని నామకరణమనియు మన మూహింపఁదగియున్నది. కాలస్థితినిబట్టి యనేక విచిత్రములగు స్వల్పజంతువు లుత్పన్నమగుటయు నది మాఱఁగనే యవి నశించుటయు మనము చూచుచున్నాము. ఆర్ద్రకార్తెయం దెఱ్ఱిపురుగులును స్వాతికార్తెయందు మిణుగురుపురుగులును గాన వచ్చిన ట్లితరకాలములఁ గానరావు.

అటులనే పంచభూతముల విపరీతభాగమేళనముచే నొకకాలమున నొకవిధమగు జంతుసంతతి ప్రపంచమునం దెల్లెడలం గాని యొకప్రదేశమందే కాని సకృత్తుగం గాని యుత్పన్నమగుట స్వాభావికమైనట్లు తోఁచుచున్నది.

హిమాలయప్రాంతమందలి కీటకాదులకును గాలవ్యత్యయమే యుత్పత్తికారణమని మన మెఱుంగునట్లు ప్రపంచమునం గల సర్వజంతువృక్షలతాదిజన్మంబులకును నిట్టి కాలవ్యత్యయముతోఁ గూడిన భూతసంయోగమే కారణమై యనంతర మాబీజము వృద్ధి యగుచున్నట్లు నిశ్చయింపఁదగియున్నది. దేశాంతరములందు మనము విని కని యెఱుఁగని జంతుజాలము లిపుడును వర్ధిలుచున్నటులనే కాలాంతరముల విపరీతజంతుసంతానములు పుట్టి నామశేషమైన లేకుండ నశించినవని మన మొప్పుకొనక తప్పదు. ఇట్టి దివ్యశక్తినే మనము భగవంతుఁడని యారాధించుచున్నాము. అట్టిసంయోగవిశేషముచే దేశదేశములంగల జంతుజాలము లన్నియు నుత్పన్నములై యనంతర మంగాదంగా త్సంభవతి యనుశ్రుతి ననుకరించుచున్నవి. వృక్షజాతులు నిట్టివే యని నాతలంపు. ఇందువలన బీజముకన్న వృక్షమే మొదలని నిశ్చయింపఁదగియున్నది. ప్రపంచ ముత్పన్నమై యెన్నియో వేలసంవత్సరము లైనదని యన్నిమతములవారును నొప్పికొందురు. అట్టి యొక మహాద్భుతసంయోగముచేతనే మానవజాతియు నుత్పన్నమై యుండనోపు. మతాంతరస్థులు ప్రప్రథమమున నీశ్వరుఁ డొక మగవానిని నొక యాఁడుదానిని సృజించెననియు మానవకోటియెల్ల వారిసంతతియే యనియు వారే భూగోళమంతటను వ్యాపించిరనియుఁ జెప్పు నంశములు విపరీతముగఁ దోఁచుచుండును. భగవంతుని దృష్టియందు మనుష్యుఁడును జీమయు సమములే యని జ్ఞానులు వచింతురు. కాలవ్యత్యయముచే సర్వదేశములందును నొకసారిగనే చీమ లుత్పన్నమై నశించును.

అటులనే మానవజాతియుఁ గాలసంయోగముచేఁ బుట్టి వృద్ధిఁబొందుచుండి యిట్లు [illegible] యుక్తమని తోఁచెడిని. మానవుని జీవితకాలములోఁ జూచు వివిధజంతువుల యుత్పత్తిరూప [illegible] దేశాంతరములయందు వానికిఁగల సామ్యమును దలపోయఁగాఁ గాలభేదముచే భగవత్సంకల్పమాత్రమున నట్టి సృష్టి వృద్ధులు జాతులు నైజసిద్ధములై భగవన్మహిమ నిజముగ గ్రహించి యానందింపనేర్చిన ప్రతిభాశాలిని [illegible]. ఇట్టి సృష్టియగు ప్రతిజంతువులయందు నాకారమునందు గొప్పవి కొన్ని బుద్ధియందు గొప్పవి కొన్ని కలవు. ఇటులనే ప్రతిజంతువునకు నొక వైలక్షణ్యము కలదు. దానిని వివిధనామములచే జాతిభేద మొనరించుట కా వైలక్షణ్యమే కారణము. మానవజాతికి నట్టి వైలక్షణ్యము సహజమే. తక్కినజంతువులకుఁ బోలెఁగియుండు నాకారభేదముచే నిది [illegible]. ఇది కాక యని యెటుల గుర్తింపఁగలమో యటులనే మన శరీరచ్ఛాయ ముఖవిలాసము శక్తి మొదలగువాని భేదములచే నెఱుంగఁబడెను. మనబుద్ధియందు భేదము కలదనుట నిర్వివాదాంశమే. ఒకరికి శక్తి బుద్ధిబలము లధికముగ నుండుట కలదు. అట్టి [illegible] మెట్టిన మహాత్ములు నెల్లరను విశదీకరించి తమ మహిమ నెల్లడించిరి. అట్టివారే మతకర్తలు. మహామహులు జనసామాన్యమునకు భగవదారాధనకీలక్షణము భక్తితత్త్వముఁ దాము [illegible] యెల్లరు [illegible] ఫలానుభవహేతువుల నొసంగిరి. మతకర్త లొకరినొకరు నిందింపరు. వారి కాలము నొకటి లేదు. వారి జన్మదేశములును వేర్వేరే. వీరు బోధించిన మార్గములు వేఱువేఱు. అన్నియు భగవన్మయములే. [illegible] మనను [illegible] సర్వమతములు నేకమే కాని భేద మించుకయు లేదు.

అయినను విరోధములును కష్టములును ఘోరములగు హత్యలం గూడి సర్వదేశములందును మతవ్యాప్తికొఱకు జరుగుచు వచ్చెను. ఇట్లు జరుగుట కేవలము విరుద్ధమే యైనను ఖండనమండనములు [illegible] చేరి యిట్టి విపరీతములకు గారణమగుచుండిరి. [illegible] సమర్థకముగ బోధించినను నొప్పికొనక తమ నిశ్చయమే సరియని వాదించుచుందురు. వీరికి సహనవృత్తి కుఱు స్వల్పము. వీరిజ్ఞాన మెట్టిదన నొక కుటుంబమున జనించిన నలువురు సోదరులు భిన్నరుచి గలవారుగ నుండి మాధుర్యాపేక్ష యధికముగఁ గలవారి నామ్లాపేక్షగలవారలు తిరస్కరించుటకన్న [illegible]. అట్టి రుచిభేదముకన్న నే మతమునందును న్యూనాధిక్యములు లేవు. కలవని వాదించువారును బాధించి కాని బోధించి కాని సర్వమతముల నేకముగఁ జేయఁదలంచువారును నే మతమునందేని నిజమగు ప్రవృత్తి లేనివారే యని గట్టిగఁ జెప్పవచ్చును. అంటురోగములు సాధారణముగ వస్త్రముల నాశ్రయించునని యారోగ్యశాస్త్రజ్ఞు లందఱు నంగీకరించిన విషయమే. వానిని నీటఁ దడిపి గాలి నార్చి యెండ వానిపైఁ బాఱునట్లొనరించిన మాలిన్యము సాధారణముగ నివారణమగును. మన యారోగ్యమునకు [illegible] ధారమగు భోజనసంయోగము లవసరమని మనవా రాలోచించి వస్త్రములు శుభ్రపఱచిన పదార్థములనే వాడునట్లాచారనియమ మొనరించిరి. [illegible] గని నవనాగరికులు [illegible] యాచారనిరసనము గావించుచుందురు. ఇతరమతస్థు లిటులఁ జేయుట లేదన నవకాశము లేదు. అవి దేశకాలపాత్రాధీనములై [illegible]. తమ మత

ములు ప్రబలిన దేశములం దాదరణీయములగు నాచారముల నామతములవార లవలంబించుచున్నారు. తదితరులు మూర్ఖులని దూఱువారు పాషండులనిపించుకొందురు. భావాద్వైతము కలిగియుండవలెఁగాని క్రియాద్వైతము కూడదని మనవారు చెప్పెదరు. చొప్పున నోర్పును నేర్పును గలిగి మతాంతరస్థులతో సైత మైత్రికలిగి మెలఁగుట పరమోత్తమధర్మము. భిన్నాభిప్రాయములుగలవారిని గూడఁగట్టి తీసికొనిరాక తమ మనోనిశ్చయంబున కనుగుణముగా నాచారభేదము కలిగినంతమాత్రమున వారిని విడఁద్రొక్కుచుండినఁ గొంతకాలమునకు మతగౌరవమును మతమూనఁ బ్రవేశించు జనుల సంఖ్యయుఁ దుదకు మతమును నశించును. కాన మతసంబంధంబందు జనసమ్మతముగ నాచారముల నవలంబించుకొనుచు నీశ్వరభక్తియుక్తులై సంచరించు వారి హృదయములందలి జ్ఞానప్రకాశము గాలిసోఁకని దీపకళికవలె నిష్కళంకమై చలనములేక యుండును. ఎన్ని మతగ్రంథములు చదివినను సృష్టిచిత్రములం గాంచి భగవన్మహిమ గ్రహించిన సంతసము విషయాంతరములచేఁ గలుగనేరదు.

భగవన్మహిమానువర్ణనముచేఁ జనించిన పరమానంద మితరవిచారముల బుద్ధిం జొరనీయదు. ఇది యనుభవవేద్యమే కాని యితరులబోధచే నేర్చుకొనఁదగిన యంశము కాదు. సృష్టిచిత్రములు మనకు దినదినము ననుభవముగలవిషయములే. మన మొక్కఁటిని పోలిన మఱియొక చెట్టు పుట్టదు. ఒకజంతువువలె మఱియొకజంతువుత్పన్నము కాదు. వ్యక్తిజాతియందుఁగాని జంతుసమూహములందుఁగాని రూపభేదము లేక సర్వకాలమును భగవన్నిర్ణయము మార్పునందక సాగుచుండు నియమము విచారించిన కొలఁది మనంబునకు నాశ్చర్యము మఱియొకదానిచేఁ గలుగదు. మనవారిలో ననేకులు ప్రతివానికిని జన్మకాలమందే యాయుర్నిర్ణయమైయుండుననియు నట్టికాలమాసన్నమైనపుడు వారు మృతినొందుదురనియుఁ దలంచుచున్నారు. లోకప్రవాహమునందు సర్వపదార్థములు వాని వాని నియమములచొప్పున జరుగునట్లు నియమించి యీశ్వరుఁడు చూచుచుండునే కాని ప్రతిజీవికి నాయుఃప్రమాణనిర్ణయ మొనరించు నని తలంచుటయు వెఱ్ఱియనియే నాయభిప్రాయము. జంతుసామాన్యమందు భేదము లేకుండ సృజించు నీశ్వరుఁడు మన యాయుర్దైర్ఘ్యములందు భేదమొనరించఁడని నమ్మవచ్చును. మన కర్తచేతనే భేదమేర్పడునని నిశ్చయముగ నాలోచించినఁ దెలియనగు. నల్లనిరూపముగల తల్లిదండ్రుల కెఱ్ఱనివారును రోగిష్ఠులకు బలిష్ఠులును గారణాంతరము లేనిదె జనించుటయును. మనకు దినగండము నూఱేండ్లాయువు. గండము తప్పించుకొనునంతవఱకు జీవించఁగలము. ఈతత్త్వము విచారించినకొలఁది లోఁతుకు దిగవలసియుండును. కష్టములును దుఃఖములును ననేకుల దైవభక్తుల నొనర్చును. ఆపత్తు లెఱుఁగనివారు దైవస్మరణ మఱచిపోవుదురు. సర్వేశ్వరుఁడు ప్రపంచమున నొక్కొకరి జీవితకాలమున ననేకసుఖదుఃఖంబులు తటస్థపడునట్లొనరించును. ఈరెంటియందును దన్మహిమ నెంచువారలు భక్తిగలవారు. దుఃఖముకలిగినప్పుడుమాత్రము ధ్యానించువారు మధ్యములు. ఎప్పుడును దలఁచనివా రధములు. వారు మానవులని వచింపవల్లకాదు.

ప్రతివారికిని దనకు దైవసాన్నిధ్యము కలుగవలెననియుఁ దాను మహనీయుఁడుగ నుండవలెననియుఁ వాక్సిద్ధి యొనఁగూడవలెననియుఁ గోరిక యొకానొకప్పుడైనఁ గలుగక మానదు. తత్సిద్ధినందినవారిం గానము. దయాసత్యశౌచనియమవర్తనులకుఁ బైన వివరించిన సిద్ధిత్రయముఁ గరతలామలక మగును. ఇది యనుభవవేద్యము. నిశ్చితము. కాశీపట్టణము గాంచఁగోరు నాంధ్రదేశీయుఁడు దక్షిణాభిముఖముగ నెంతదూర మరిగినను గమ్యస్థానముం గనఁజాలనటుల మార్గాంతరవర్తియగువాఁడు ఋజుమార్గప్రవర్తకఫలసిద్ధి గోరుట వెఱ్ఱితనము.

సర్వకార్యాచరణమునకును మనస్సు ప్రధానము శరీరము రథము. దీనికి సారథి బుద్ధి. మనసు పగ్గములవంటిది. మనఃపాశము బిగఁబట్టనిచో నింద్రియములు విషయాధీనములై దేహిని లోఁబఱచుకొని దేహరథమును గోరినట్లెల్లఁ బాఱఁదోలుచుండును. మనస్సంతుష్టి మానవుఁ డపేక్షింపఁదగిన లక్షణములలో నెల్ల గొప్పది. ఇది లేనివానికి సుఖములేదు. ఇఁక నేవిధమగు సల్లక్షణము లేదనియే చెప్పవచ్చును. ఈ లక్షణముగలవాని కిహపరసుఖములు కరతలామలకములే.

అగర్భశ్రీమంతులకంటె మనస్సంతుష్టి యధికగౌరవసుఖముల నిచ్చును. అది మహాజనసల్లక్షణము. భోగాపేక్ష దారిద్ర్యకారకమును సర్వసంపన్నాశనకరము నైయుండును.

జ్ఞానోదయమైనవారికి వైరాగ్యభావ ముదయించును. అట్టివారలు యథాసంభవప్రీతికాములై మెలఁగుచుందురు. వారికింగల మనశ్శాంతి యన్యథా కలుగదని నిశ్చయముగఁ జెప్పఁగును. ఆత్మజ్ఞానానురక్తి యింద్రియాధీనశక్తి మానవుఁ నెట్టిదున్నల దశకైనఁ దెచ్చును.

తీర్థయాత్రలచే భక్తి కుదురును దేశాంతరసందర్శనమువలన బుద్ధి వికసించును. కష్టసుఖములు తెలియును. పరోపకారచింత కలుగును. వినోదార్థముగను ఋణము లొనరించియుఁ దీర్థసంసేవన మొనరించుట శ్రేయస్కరి కాదు.

—♦ పలువుర యభిప్రాయములు ♦—

(25) క్రీ. శ. 700 కు 750 కి నడుమఁ బొడమిన కుమారిలభట్టునకుఁ బూర్వము శంకరభగవత్పాదు లుండిరని తాము వ్రాసిన బుద్ధేతిహాసమునఁ దారానాథ తర్కవాచస్పతి బియేగారు చెప్పుకొనిరి. శంకరభగవత్పాదులకును గుమారిలభట్టునకు సమాగమ ముండినట్లు సచ్చరిత్రకారు లందఱును నుచ్చరించియుండుటచేఁ గుమారిలభట్టుకాలమే శంకరుల కాల మగుచున్నదనియుఁ గుమారిలభట్టుకాలము క్రీ. శ. 650 కి 700 కు మధ్యదేశ మనియు సామవిధానబ్రాహ్మణముయొక్క గ్రంథోపోద్ఘాతమునఁ డాక్టరు బర్నలు వ్రాసియున్నాఁడు.

(26) సూర్యవంశీయుఁడగు వృషదేవుని రాజ్యసమయముననో తన్మరణోత్తరము కొన్నిమాసములకో శంకరభగవత్పాదులు నేపాళరాష్ట్రమునకుఁ జనియుండెననియుం వారు తద్రాష్ట్రమం దున్నప్పుడు పుట్టిన తన కొమరునకు వృషదేవుఁడు శంకరదేవుఁడని పేరు పెట్టెనని యీ వృషదేవుఁడు క్రీ. శ. 630, 655 నడుమ నుండుటచే శంకరభగవత్పాదులు 7 వ శతాబ్ది యాద్యభాగమునఁగాని యంత్యభాగమునఁగాని యున్నట్లు సిద్ధించుచున్నదనియుఁ ద్రైలింగపండితులు నిర్ణయించిన కాలమునకును నే నూహించిన కాలమునకును 150 సం॥ల కెక్కువ భేద మున్నదికాని యెట్లైనను శంకరాచార్యకాలము వృషదేవకాలమున కర్వాచీనమైయుండదనట్లు ధైర్యముతోఁ జెప్పఁగలనని ప్లీటను 9-10-1885 ఇండియన్, అంటిక్వేరీ భారతవర్షేతిహాసము 16వ భాగమునఁ బ్రకటించియున్నాఁడు.

(27) శ్లో॥ ధర్మ్యే ద్వావింశతిశకే సప్తత్రిద్విసహస్రకే
అబ్దే సర్వజితే జాత స్వమాసే పంచమీదినే,
సుమహార్ద్రే శుభే లగ్నే హ్యుచ్ఛస్థగ్రహపంచకే
సా సతీ సుషువే బాలం శంకరాఖ్యం జగద్గురుమ్.

అని సదానందస్వామి వాక్యములచే 2722 కలియుగాబ్దము సర్వజిత్ సం॥ పుష్య పంచమికి 5 గ్రహము లుచ్చస్థితములైయుండ శుభలగ్నమున శంకరాచార్యుల జననమని కొంద ఱందురు. గణితముచేసినచోఁ జాపమునఁ బంచగ్రహము లుచ్చగతములు కావు గనుకను నట్లయిదు నుచ్చగతములైనపుడు మహారాజయోగమును బూర్ణాయుర్యోగమును బట్టవలసియుండ నల్పాయుర్యోగమును సన్యాసయోగమును బట్టుట యనుపపన్నమగుటవలనను నిది చింత్యమని కొంద ఱందురు.

(28) శ్లో॥ దుష్టాచారవినాశాయ ప్రాదుర్భూతో మహీతలే,
సఏవ శంకరాచార్యః సాక్షాత్ కైవల్యనాయకః.
నిధినాగేశవహ్న్యబ్దే విభవే శంకరోదయః.
అష్టవర్షే చతుర్వేదీ ద్వాదశే సర్వశాస్త్రవిత్
షోడశే కృతవాన్ భాష్యం. ద్వాత్రింశే మునిరభ్యగాత్
వైశాఖే పూర్ణిమాయాంతు శంకరశ్శివతామగాత్.

అని గోవిందభట్టుకు వేలుగ్రామమున దొరకిన కాగితములలో నాగరాక్షరములతో వ్రాయఁబడియుండుటచేఁ కలి 3889 శంకరులజన్మమనియు బ్రహ్మాది 32 వ యేట గుహాం బ్రవేశించి పిదప వైశాఖపూర్ణిమను దేహమును త్యజించిరనియు నిది క్రీ. శ. 788 ప్రభవించుటకును 820 తనువువిడచుటకును సరిపోవుననియు 1882 జూను నెల యిండియన్, ఆంటిక్వేరీ భారతపత్రికయందు 11వ భాగమున వ్రాయఁబడియుండెననియుఁ బ్రొఫెసరు విష్ణుమహాదేవపాటకమహాశయులు తెలుపుచున్నారు. అట్లు కలి 3889 క్రీ. శ. 788 విభవ వైశాఖ శు ౧౦ [illegible] శంకరులు జన్మించిన ట్లేర్పడినది.

(29) కలి 3889 కాలటిప్రాంతస్థ కల్పిగ్రామమునఁ [illegible] పెరుమాళ్లు మహాయుద్ధసమయమందు శంకరుల యుత్పత్తియని స్పష్టముగా మలయాళభాషను విలిఖింపఁబడిన కేరళోత్పత్తిం గీర్తితమఁట. ఆ పెరుమాళ్లరా జానెగొంది కృష్ణరాజుచేఁ గేరళసింహాసనముపైఁ గూరుచుండఁబెట్టఁబడెనఁట. హిందూమతము నేవగించి తురకలలోఁ గూడెనఁట. మక్కాలో మరణించెనఁట. తరువాతఁ దద్భ్రాతృపుత్రుఁడు కేరళరాజ్యమున కభిషిక్తుఁడైనట్లును దదభిషేకకాలముననేనో తరువాత నభిషిక్తుఁడైన యనంతరమునో చేరమాఁ పెరుమాళ్లు మక్కాయాత్రమరణసూచకముగా మాంత్రి మద [illegible] జపించుచు వచ్చినట్లును క్రీ. శ. 825, 827 మధ్య చేరమాన్ పెరుమాళ్ల గ్రామముననో యుండినట్లును మఱియును మానెళ్లే [illegible] జహాదినమునను [illegible] యుగాదమని యుండెనో యేమో యొక మలబారు [illegible] నను పేర యకారముఁ [illegible] సమాధి చేయఁబడెననియుఁ దత్సమాధ్యుపరిస్థిత శిలపైఁ జెక్కఁబడెనఁట. ఆ యారబ్బవచనము [illegible] చేరమాళ్లరాజు కాలమునకు సరియగు క్రీ. శ. 788, 820 మధ్యది శంకరాచార్యసమయమని కాశీనాథపండితులు చెప్పుచున్నారు. దానికి తైలింగశాస్త్రీ [illegible] క్రీ. శ. 6 వ శతాబ్దాంతమో 7 వ శతాబ్దప్రారంభమో [illegible] సూక్తికిని వైరుధ్యము వాటిల్లెను.

(30) శ్లో॥ కల్యాదిమే మహాదేవి! సహస్రద్వితయాత్పరం
సారస్వతా స్తథా గౌడా మిశ్రాః కర్ణా జినా ద్విజాః
ఆభీరానాశనా దేవి! ఆర్యావర్తనివాసినః
జైత్రా వింధ్యనిలయా భవిష్యంతి మహీతలే.
శబ్దార్థజ్ఞానకుశలా స్తర్కకర్కశబుద్ధయః
జైనా బౌద్ధా బుద్ధిమన్తో మీమాంసానిరతాః కలౌ.
వేదచోదితవాక్యానా మస్యైవ ప్రశోచితాః
ప్రత్యక్షవాదకుశలా శ్శల్యభూతాః కలౌ యుగే
మిశ్రా శ్శాస్త్రకుశా స్త్రై రద్వైతచ్ఛేదినోంబికే!
కర్మైవ పరమం శ్రేయో, నైవేశః ఫలదాయకః,
ఇతి యుక్తిపరామృష్టై ర్వాక్యై రుద్బోధయంతిచ.

తేన ఘోరాః కలౌచాన్యే శ్రుతిస్మృతిపరా భవంతిచ.
తేషాముత్పాటనార్థాయ సృజామీశే! మదంశతః
కేరళే శశలగ్రామే విప్రపత్న్యాం మదంశతః
భవిష్యతి మహాదేవి! శంకరో ద్విజసత్తమః
శివరహస్యము 9 అం. 16 అ.

అని కలి 2 వేల సం॥లు గడచినతరువాత శంకరాచార్యుల యవతారమైనట్లు వ్యాసమహర్షి వచించెను.

(31) పతంజలిశిష్యులగు గోవిందభగవత్పాదులు భాష్యమును బఠించినట్లు శంకరవిజయమున వర్ణించుటచేతను గోవిందభగవత్పాదులకు శంకరభగవత్పాదులు భాష్యమును జెప్పుటచేతను నాయన యుండవలెను; మందిరమున కేగినప్పుడు వ్యాసజైమినులు శ్రాద్ధనిమంత్రితులై వచ్చియుండుటచేతను భట్టపాదులను శంకరభగవత్పాదులు ప్రయాగలో దర్శించుటచేతను వీరియందఱిది యేకకాలమే యగుచున్నది. పతంజలి వారల యనంతరమనియు వ్యాకరణశాస్త్రప్రణేతయగు పాణినికాలము కథాసరిత్సాగరీయ కథాపీఠలంబకోక్తరీతిని పూర్వమీమాంసాకారుడును నందామాత్యుడును నగు నుపవర్షుని యొక్కయు నుపాధ్యాయుడగు వర్షునియొక్కయు సమయమనియు నందరాజ్యము

శ్లో॥ నవనందా ద్విజానేకే త్రిషు గణాధిక శతత్రయే
భవిష్యం నందరాజ్యంచ చాణక్యో యాన్ హనిష్యతి.

అనుస్మృత్యుక్తిం బట్టి కలి 2310 సం॥ల యనంతరకాలమందనియు; నది

శ్లో॥ మహాపద్మపతిః కశ్చిన్నందః క్షత్రవినాశకృత్
తతశ్చాష్ట భవిష్యంతి సుమాల్యప్రముఖాః సుతాః.
య ఇమాం భోక్ష్యంతి మహీం రాజానశ్చ శతం సమాః
(12 స్కం. 2 అ)

అని నూఱు సం॥ లుండునట్లు వ్యాసులచే శ్రీమద్భాగవతమునం జెప్పంబడెననియుం దదనంతరము చంద్రగుప్తుని సమయముగాని తదుత్తర సన్నికృష్టసమయముగాని పతంజలి దనియు నది కలి 2410 సం॥ల కనంతరమనియు నదియు నాచార్యులకాలమనియుం గొంతమంది చెప్పుచున్నారు.

(32) నాస్తికమతనిరాసకమగు శారీరకభాష్యమును సర్వజగమునం బ్రసరింపం జేయుట ద్వారమున శంకరాచార్యులు జరిపిన దిగ్విజయములో సుధన్వరాజు సహాయుండనియు నందాంతం క్షత్రియకుల మనునార్యోక్తి నందులతోనే క్షత్రియాభావము జాటుచున్నదికావున నందులకుం బూర్వమే సుధన్వుం డుండవలయుననియుం నాయన సాహాయ్యముతో దిగ్విజయముచేసిన యాచార్యుల కాలము నదియే కావలెననియుం

శ్లో. అవలంబ్య సుధన్వానమాచార్యైర్దిగ్జయః కృతః.
తమేవతు సమాలంబ్య హోరా జ్ఞేయా మనీషిభిః.

దుర్గ్నాప్వపి యదా నాస్తి కా కథా స్యాత్సుధన్వనః?
నందాత్ప్రాగేవ విజ్ఞేయ స్సుధన్వా శ్శంకరో గురుః.

అని యభియుక్తు లాడుచున్నారనియు నందోత్పత్తికాలనిర్ణయమునకు

శ్లో. యదా మఘాభ్యో యాస్యంతి పూర్వాషాఢాం మహర్షయః
తదా ప్రభృతికాలేతు నందో రాజా భవిష్యతి.

అను పరీక్షిత్తునుగూర్చి శుకుఁడుచెప్పిన భవిష్యోక్తి ప్రమాణమనియు నొక్కొక్క నక్షత్రమున నొక్కొక్క నూఱు సం॥ లుండెడి సప్తర్షులు మఘకు 11 వది యగు పూర్వాషాఢకు వేయియేండ్లకుం బైంగాని రారుగాన నట్లు పూర్వాషాఢకు వచ్చినప్పుడు నందుల యుత్పత్తియని యెతచ్ఛ్లోకార్థమనియు నా నందుల కాలమైన కలి 2310 కిం బూర్వమైన సుధన్వనికాలమే యాచార్యుల కాలమైనట్లీరీతిగా నేర్పడుచున్నదనియుం గాశీస్థ కైవల్యధామనివాసి శ్రీకృష్ణానందసరస్వతీస్వాములవారు చాటుచున్నారు.

(33) నతోఽస్తి ద్వయో స్సంబంధ స్సంభవతి, న స దసతో రసతో ర్వా, అభావస్య నిరుపాఖ్యత్వాత్ ప్రాగుత్పత్తే రితి మర్యాదాకరణ మనుపపన్నం. సతాంహి లోకే క్షేత్రగృహాదీనాం మర్యాదా దృష్టా. నహి వంధ్యాపుత్రో రాజా బభూవ ప్రాక్పూర్ణవర్మణోఽభిషేకా దిత్యేవం జాతీయకేన మర్యాదాకరణేన నిరుపాఖ్యో వంధ్యాపుత్రో రాజా బభూవ, భవతి, భవిష్యతి వా విశేష్యతే యని యుపదేశవేదమగు ఆపేక్షయు దానికి వివరణపరమైన బ్రహ్మసూత్రభాష్యమున శంకరులు దృష్టాంతమిచ్చుటచే భారతదేశమున దప్పక పూర్ణవర్మ పేరుగల రాజుండినట్లు తెలియుచున్నదనియు, వనవాసికదంబుల యొక్కయు వేంగిపుర పల్లవులయొక్కయు మహోబచందేలులయొక్కయు మగధమౌఖరులయొక్కయుం గాశ్మీరోత్పలులయొక్కయు నన్యవంశోత్పన్నులయొక్కయు నేవుల సమూహముల బూర్ణవర్మనామములు రెండుండెంగావున నయ్యెడ నెక్కండు పూర్ణవర్మ లుండియుండురనియుం బశ్చిమమగధప్రపాలుం డొకపూర్ణవర్మ హుయెన్‌సింగుచే పర్ణేశింపబడియెననియు నట్టి యనేకులలో నొకపూర్ణవర్మ క్రీ. శ. 613 మొదలు 635 వఱకు మగధరాజ్యమును బాలించెనని మఱికొందఱనియు 6 వ శతాబ్దాంతము నందు మగధము నేలెనని మఱికొందఱనియు నతం డశోకాన్వయమున కంతిముండని హుయెన్‌సింగుచే నుదాహృతమనియు నీ హుయెన్‌సింగు చీనాదేశీయుండనియుం బౌద్ధుండై భారతవర్షమున 629 మొదలు 645 వఱకు బహుదేశములం బర్యటించుచు 637, 638 మగధదేశమున మనియుండెననియు నపుడు పూర్ణవర్మనుగాని శాంకరభాష్యములనుగాని దర్శించుటకుం బ్రయత్నింపఁడు. కాఁబట్టి యతం డంతకుం బూర్వమే మృతుండై యుండుననియు నందున షష్ఠశతకాంతముగాని సప్తశతకాదిగాని శంకరుల కాలమనియుం గొందఱనుచున్నారు. విద్యమానుని విడిచి వేనినో గ్రహించుట విలంబోపస్థితికమగుట బ్రతికియున్న పూర్ణవర్మనే యాచార్యులు భాష్యమునం బరిగ్రహించె ననియు నతం డుత్తరదేశస్థుండగు నొండొకపూర్ణవర్మయనియుం నక్కాలము షష్ఠశతకాంతమో సప్తశతకాదియో యనియు నదియే యాచార్యుల కాలమనియు నింకం గొందఱు ప్రకటించుచున్నారు.

స హా యు లు

౧ మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లపల్లి.
౨ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౩ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణము, దుగ్గిరాల.
౪ తిరుమలనల్లాన్ చక్రవర్తివరదాచార్యుల అయ్యవార్లంగారు,
శాతాపురము.
౫ రాయచూరి బండేరావుగారు, అయినాపురము.
౬ రాజా మంత్రిప్రెగడ రాఘవరావుగారు - లింగగిరి.
౭ చిక్కరాజు మట్టపల్లిరావుగారు - చెలకుర్తి.
౮ నాదరగుల్ సంగమేశ్వరరావు దే॥ గారు శ్రీశ్రీ జగద్గురు
పుష్పగిరి సంస్థానపు ఏజంటు.
౯ అద్దంకి ... తిరువేంగడతాతదేశికాచార్యులయ్యవార్లంగారు.
తక్కెళ్ళపాడు.
౧౦ మియ్యాపురం రామకృష్ణారావుగారు, కొల్లాపురం.
౧౧ మల్లాది నరసింహమూర్తిగారు, ప్లీడరు, గురజాల.
౧౨ కురికాల వెంకటేశ్వరరావు దేశముఖుగారు, పులిగెళ్ళ.
౧౩ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావుగారు, లింగగిరి.
౧౪ జింకా వెంకటసుబ్బారావుగారు, వకీలు, గురజాల.
౧౫ వద్దిరాజు సత్యనారాయణరావు దేశపాండ్యాగారు, మేడిపల్లి.
౧౬ గొట్టిపర్తి సుబ్బారావుగారు, వకీలు, సింగరేణికాలరీసు.
౧౭ మారేపల్లి వెంకటకిషన్‌రావు, మాధవరావు దేశముఖుగార్లు
కాకర్ల.
౧౮ దంటు లక్ష్మీనరసింహముగారు - సుద్దపల్లి.
౧౯ మద్దూరి సాంబయ్యగారు - పొగాకుకంపెని - పరుచూరు.
౨౦ ముద్దు చంద్రయ్య, మారేపల్లి మారుతిరావు దేశముఖు
గార్లు.
౨౧ పెసర వెంకటరెడ్డి దేశముఖుగారు, మల్లారెడ్డిపల్లె.
౨౨ మల్లెల శ్రీరామమూర్తిగారు, బెజవాడ
౨౩ బీరవోలు రామచంద్రారెడ్డిదొరవారు, వెంకటరావుపల్లె.
౨౪ ఏలూరు మాణిక్యారావుగారు, గవిచెర్ల.

అభినవసరస్వతి

సంపాదకుడు - నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది వైదికమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనము లును వ్యాసములును ప్రకటింపబడును. చందా సం॥ 1 కి రు 3-0-0

ఈ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

1	విధూవాతపీతగురుపరంపర	...	0	2	0
2	నీతిగీతలు (సుమతిశతకము, చాణిశ్లోకములు)	...	0	2	0
3	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
4	కరణీకోద్ధారిణి [ప్రాచీనప్రబంధము]	...	0	4	0
5	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
6	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
7	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
8	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
9	మూలసంహిత (ఆంధ్రము)	...	2	0	0
10	కాలదీక్షప్రబోధము (పిడుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
11	ధర్మసన్నయము	...	0	4	0
12	అస్పృశ్యతానివారణఖండనము (మల్లాది రామకృష్ణచయనులుగారు)		0	8	0
13	స్కాందపురాణాంతర్గత నాగరఖండము (౧ సంపుటము)		1	0	0
14	డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
15	డిటో నాగరఖండము (౩ సంపుటము)		1	8	0
16	డిటో నాగరఖండము (౪ సంపుటము)		1	8	0
17	పల్నాటివీరచరిత్ర		0	12	0
18	భాగవతరహస్యములు		0	4	0
19	సోమేశ్వరశతకము		0	2	0
20	జాతకచర్య (స్వకీయజీవచరిత్ర)		1	8	0
21	విధవాకబరీవిడంబనము		0	4	0

అభినవసరస్వతీ కార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్లపోస్టు,
గుంటూరు జిల్లా.